సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 14/10/2019**

## లక్ష్మీ విలాస్ బ్యాంకు లిమిటెడ్ పై భారతీయ రిజర్వు బ్యాంకు ద్వారా జరిమానా విధింపు

భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్.బి.ఐ) ద్వారా 'ఆదాయం గుర్తింపు మరియు ఆస్తి వర్గీకరణ' (IRAC) కోసం జారీ చేసిన ఆదేశాలు/మార్గదర్శకాల అనుపాలనలో విఫలమైనదన్న కారణంగా, **లక్ష్మీ విలాస్ బ్యాంకు లిమిటెడ్** పై అక్టోబర్ 14, 2019 నాటి ఆదేశం ప్రకారం భారతీయ రిజర్వు బ్యాంకు, కోటి రూపాయల జరిమానా విధించింది. ఈ జరిమానా బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 46(4)(i) తో కలిపి, సెక్షన్ 47A(1)(c) లో ఆర్.బి.ఐ కి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అనుపాలన ఉల్లంఘన కొరకు విధించడం జరిగింది.

ఈ చర్య, నియంత్రణ అనుపాలన లోపాల పై చేపట్టిన చర్య మాత్రమే తప్ప, వినియోగదారుల ఏ లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటు మీద ప్రభావం కలిగి ఉంటుందని ఉద్దేశించినది కాదు.

**నేపథ్యం**

మార్చ్ 31, 2017, ఆర్థిక సంవత్సరానికి జరిగిన బ్యాంకు యొక్క చట్టబద్ధమైన తనిఖీలో మిగతా వాటితో కలిపి, 'ఆదాయం గుర్తింపు మరియు ఆస్తి వర్గీకరణ' (IRAC) కోసం ఆర్.బి.ఐ జారీచేసిన ఆదేశాలు/మార్గదర్శకాల అనుపాలనలో ఉల్లంఘున జరిగినట్లు వెల్లడైంది. తనిఖీ నివేదిక/దస్తావేజుల ఆధారంగా, ఆర్.బి.ఐ జారీచేసిన ఆదేశాలు/మార్గదర్శకాల అనుపాలనలో విఫలమైనదన్న ఆరోపణల పై, జరిమానా ఎందుకు విధించకూడదు అని బ్యాంకుకు నోటీసు జారీ చేయబడింది. బ్యాంకు ఇచ్చిన లిఖిత సమాధానం మరియు అదనపు నివేదనలను పరిగణించిన అనంతరం, జారీచేసిన ఆదేశాలు/మార్గదర్శకాల అనుపాలనలో ఉల్లంఘున వాస్తవమని నమ్ముతూ, జరిమానా విధించాలని ఆర్.బి.ఐ నిర్ధారణకు రావడం జరిగింది.

**(యోగేష్ దయాళ్)**

**పత్రికా ప్రకటన: 2019-2020/940** చీఫ్ జనరల్ మేనేజర్